

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# తాండూరు కింగ్ మేకర్స్



తాండూరు రాజకీయాల్లో తెరవెనుక ఆ ఇద్దరు..

ఏ ఎన్నిక వచ్చినా ప్రత్యేక ముద్ర

పార్టీ ఏదైనా నమ్మి వస్తే .. గెలుపే లక్ష్యంగా స్కెచ్

ప్రత్యర్థి ఎత్తులు చిత్తు చేయగలిగిన సత్తా

అభయమిస్తే విజయమే అన్నంతగా గుర్తింపు

ఎవరితోనూ కొనసాగని శాశ్వత బంధం

నేతలతో దూరం..దూరం

అనుయాయులతో రహస్య అజెండా

డాక్టర్ సంపత్‌కుమార్, మురళీకృష్ణ వైఖరిపై రాజకీయంగా ఉత్కంఠ

**ఏ ఎన్నికలు వచ్చినా తాండూరు రాజకీయాల్లో ఆ ఇద్దరు కింగ్‌మేకర్ల పాత్ర కీలకంగా ఉంటుంది. తెరపైన సాధారణంగా కనిపిస్తూనే తెరవెనక చక్రం తిప్పటంలో వీరిది అందెవేసిన చేయి. ఆయా సందర్భాలను బట్టి అధికార, విపక్ష నేతలకు గాలం వేసి బుట్టలోకి దింపడంలో దిట్టగా గుర్తింపు ఉంది. అన్ని రాజకీయ పక్షాలు తీవ్ర ప్రతిష్టాత్మంగా తీసుకుంటున్న ప్రస్తుత మున్సిపల్ సమరంలో వీరి ఎత్తుగడలు ఎలా ఉండబోతున్నాయనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. తటస్థంగా ఉంటూ మౌన ముద్రలో ఉన్న ఈ ఇద్దరు ఎవరు? గత ఎన్నికలలో చూపించిన రాజకీయ చతురుత, వ్యూహ ప్రతి వ్యూహాలతో తాము మద్దతిచ్చిన వారి ప్రత్యర్థులను చిత్తు చేసిన తీరుపై ప్రత్యేక కథనం.**

**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**

తాండూరు నియోజకవర్గ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ సంపత్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీ కృష్ణగౌడ్ కింగ్ మేకర్లుగా గుర్తింపు పొందారు. గడచిన పలు ఎన్నికల్లో తమదైన ముద్ర వేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలొచ్చినా, స్థానిక సంస్థలైనా వారి పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ సంపత్‌కుమార్ తాండూరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నడుపుతున్నారు. 2004 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయన పేరు రాజకీయ వర్గాల్లో బాగా ప్రాచుర్యమైంది. అప్పట్లో ఆయన ఎమ్మెల్యే ఎం.నారాయణరావు వర్గీయుడుగా గుర్తింపు పొందారు. తన స్నేహితుడైన మున్సిపల్ మాజీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉండేవారు. బిసి వర్గానికి చెందిన డాక్టర్ సంపత్ పలుమార్లు ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించినా చివరి నిముషంలో ఛాన్స్ మిస్ అయింది. 2014లో ఆయన సతీమణి సునీతాసంపత్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం డిక్లేర్ చేసింది. ఆ ఎన్నికల్లో ఏడుగురు మాత్రమే కాం గ్రెస్ కౌన్సిలర్లు గెలుపొందారు. అయితే, రెండు న్నరేళ్ల తర్వాత టిఆర్ఎస్ చైర్‌పర్సన్ కొత్రికె విజయలక్ష్మిని పదవి నుంచి దించేసి ఎంఐఎంకు ఇవ్వాలని అధిష్టానం చూసింది. అనూహ్యంగా డాక్టర్ సంపత్ చక్రం తిప్పి ఎంఐఎంలోని కీలకమైన ఐదుగురు కౌన్సిలర్లను తన శిబి రంలో చేర్చుకుని సునీతను చైర్‌పర్సన్ సీటులో కూర్చోబెట్టారు. ఇది కాంగ్రెస్ అధిష్టానం ఆశీసులు లేకుండా ఆయన వ్యక్తిగత బలంతోనే సాధ్యమైందని చెబుతుంటారు.

2020లో జరిగిన మున్సిపల్ ఎన్ని కల్లో తన మిత్రుడు పటేల్ నర్సింహులు సతీమణి దీపను టీఆర్ఎస్ తరపున చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రకటించేలా చేశారు. కానీ మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి బల పరిచిన స్వప్న పరిమళ్ చైర్‌పర్సన్‌గా కూర్చున్నారు.

రెండున్నరేళ్ల తర్వాత అయినా దీపను చైర్‌పర్సన్ చేయాలని గట్టి ప్రయత్నాలు చేసినా సంపత్ ఎత్తు గడలు ఫలించలేదు. సునీతసంపత్‌ను యాలాల జడ్‌పిటిసి బరిలో దించినా.. ముగ్గురు సంతానం ఉన్నట్లు టిఆర్ఎస్ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో నామినేషన్ విత్‌డ్రా చేసుకోవాల్సి వచ్చింది. తమకు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రత్యక్షంగా సహకారం అందించడం లేదని గ్రహించిన సంపత్ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించారు. అయితే, అధిష్టానం సంపత్, కేఎల్లార్ కాకుండా బుయ్యని మనోహర్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చింది. మనోహర్‌రెడ్డి విజయంలోనూ డాక్టర్ పాత్ర కీలకమే. కానీ కొంతకాలంగా ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నారు. ఈసారి ఎలాగైనా తన మిత్రుడు పటేల్ నర్సింహులు లేదా ఆయన సతీమణి దీప ను చైర్‌పర్సన్ సీటులో కూర్చోబెట్టాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఎన్నికల గురించి ఎమ్మెల్యే ఇప్పటి వరకు తనతో చర్చించలేదని, తన సొంత బలం ఏమిటో ప్రజలకు తెలుసని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేయటం స్థానికంగా చర్చనీయాంసమైంది.

మరో కింగ్ మేకర్ మురళీకృష్ణ గౌడ్ కూడా ఇటీవల కాలంలో పార్టీకి దూరంగా ఉంటున్నారు. గతంలో యంగ్‌లీడర్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టి పైలెట్ రోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యే చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సలహాలు, సూచనలు పాటించడం వల్లనే రోహిత్ గెలిచారని మురళీకృష్ణ అంటుంటారు. అదే సమయంలో ఆయన పలు కేసులు కూడా ఎదుర్కొన్నారు. మురళీకృష్ణ సేవ లకు ప్రతిఫలంగా రోహిత్‌రెడ్డి ఆయనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఇప్పించారు.

స్వప్న పరిమళ్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ చేయడంలో కూడా మురళీ కృష్ణ గౌడ్ పాత్ర కూడా ఉంది.

అయితే, కొద్ది రోజులకే ఎమ్మెల్యేలతో విభేదాలు పొడ చూపడంతో పర్యవసానంగా మురళీ కృష్ణ లైబ్రరీ చైర్మన్ పదవి కోల్పోవాల్సి వచ్చిం ది. ఆ తర్వాత ఆయన 2023 ఎన్నికల్లో మనోహర్‌రెడ్డి శిబిరంలో చేరారు. తన సలహా, సూచనలు పాటించడం వల్లనే రోహిత్‌రెడ్డిని ఓడించి మనోహర్‌రెడ్డి గెలవ గలిగారని ఆయన వాదన. అయితే మురళీకృష్ణ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ సీటు ఆశిస్తున్నారు. పట్టణంలో జనరల్ లేదా బిసి రిజర్వు అయ్యే వార్డుల నుంచి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నట్లు తెలుస్తోంది.

కానీ ఇప్పటి వరకు ఎమ్మెల్యే నుంచి ఎలాంటి పిలుపు రాలేదని సమాచారం. దాంతో తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఏదేమైనా కానీ.. ఈసారి ఎన్నికల్లో వారి ఎత్తుగడలపై ఎక్కడా అంతు చిక్కడం లేదు. తమకు తగినంత ప్రాధాన్యత కూడా లభించడం లేదని సదరు కింగ్‌మేకర్లు పెదవి విరుస్తున్నట్లు తెలుస్తోంది.

## నందిగామలో అవినీతి జలగలు

✷ ఎసిబికి చిక్కిన ఎంపిడివొ, ఎంపివొ, గ్రామ సెక్రటరీ

✷ ఈదులపల్లిలో భవన నిర్మాణానికి రూ.ఐదు లక్షల డిమాండ్

✷ రూ. లక్ష లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం





మండల పరిషత్ కార్యాలయంలో ఎసిబికి చిక్కిన ఎంపిడివొ, ఎంపివొ, గ్రామ సెక్రెటరీ

**నందిగామ, జనవరి 7, ప్రభాతవార్త :** ఇచ్చిన ప్రభుత్వ జీతాలు సరిపోలేదేమో అధికారితో సహా కిందిస్థాయి సిబ్బంది కుమ్మక్కై ఓ భవన నిర్మాణం యజమానినీ అనుమతి కోసం ముప్పు తిప్పలు పెట్టారు. ఐదు లక్షలు కావాలని డిమాండ్ చేసి రెండున్నర లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. ఇంకేముంది అవినీతి అధికారుల ఆట కట్టించాలని నిర్ణయించుకున్న సదరు భవన యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎంపీడీవో సుమతి లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. ఆమెతో పాటే ఎంపీఓ తేజ్ నాయక్, సంబంధిత గ్రామ కార్యదర్శి చెన్నయ్యలు ఏసీబీ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో బాధితుడు జర్నలిస్ట్ బొబ్బిలి ప్రవీణ్ అధికారులకు లక్ష రూపాయల లంచం అందజేశాడు.

అప్పటికే పదకం ప్రకారం కాపు కాసి ఉన్న ఏసీబీ రంగారెడ్డి జిల్లా డిఎస్పి ఆనంద్ కుమార్ తదితర సిబ్బంది ఉన్నఫలంగా అధికారిని నగదుతో సహా అదుపులోకి తీసుకున్నారు. నందిగామ ఎంపీడీవో సుమతి, ఎంపీ ఓ తేజ్ నాయక్, ఈదులపల్లి గ్రామ సెక్రటరీ చేన్నయ్యలు ఒకేసారి లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడంతో సంచలనం రేకెత్తించింది.

ఈదులపల్లి వద్ద ఓ వ్యవసాయ క్షేత్రంలో బవనాలు కడుతుండగా అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే వీటి అనుమతి కోసం ఐదు లక్షల రూపాయలు ఎంపీడీవో సుమతి ఎంపీ తేజ్ నాయక్ గ్రామ కార్యదర్శి చేన్నయ్యలు డిమాండ్ చేశారు. అయితే అంత డబ్బు ఇచ్చుకోలేనని చెప్పడంతో బేరం కుదుర్చుకొని రెండున్నర లక్షలు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని బలవంత పెట్టారు.

ముందుగా అనుకున్న ప్రకారం 1.5 లక్షలు మొదటి విడతగా చెల్లించారు. రెండవ విడుదల 1 లక్ష రూపాయలు రంగం సిద్ధం చేసి ఏసీబీనీ ఆశ్రయించారు. దీంతో రంగారెడ్డి జిల్లా డిఎస్పి ఆనంద్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది చాకచక్యంగా పట్టుకొని వారిని విచారిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తమ వేతనాలు సరిపోవని లంచ అవతారం ఎత్తి ప్రజలను పట్టి పీడించుకో తింటున్న వైనం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో కూడా అనేకమంది అధికారులు ఇష్టానుసారంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు అంటున్నారు ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ పెరుగుతోంది.

## దేవుని అనుగ్రహంతో దూసుకెళ్తా

శిలాఫలకాలకే పరిమితమయ్యే శాసనసభ్యుణ్ని కాదు

కుట్రలతో ఆపాలంటే అభివృద్ధి ఆగదు

మనోహర్‌రెడ్డి భావోద్వేదం



షాపులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**తాండూరు, జనవరి 7, ప్రభాతవార్త :** కుట్రలు చేసి అభివృద్ధిని ఆపాలనుకుంటే ఆగదని తాండూరు శాసనసభ్యుడు బుయ్యని మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకిచ్చిన మాట ప్రకారం రెండేళ్లలో ఎంతో ప్రగతి సాధించామన్నారు. ప్రసిద్ధిగాంచిన భావిగి భద్రేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని దేవాదాయశాఖకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌ను బుధవారం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే భావోద్వేగంతో మాట్లాడారు. ఎన్నికలపుడే రాజకీయాలు చేయాలని, అభివృద్ధి పనులను ఆపాలని కుట్రలు పన్నడం తగదని హితవు పలికారు. భద్రేశ్వర ఆలయానికి చెందిన షాపులు శిథిలావస్థకు చేరడంతో వాటిని కూల్చివేసి కొత్త వాటిని నిర్మించడం పట్టణానికే తలమానికంగా నిలిచిందని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ పనులనూ ఆపాలని కొంతమంది కోర్టును ఆశ్రయించడం శోచనీయమని అన్నారు. ఎవరైనా మత విశ్వాసాలకు, ప్రార్థనాలయాలకు వ్యతిరేకంగా కుట్రలు చేయవద్దని హితవు పలికారు. దేవుని అనుగ్రహం ఉన్నంత వరకు అభివృద్ధికి ఎలాంటి అవరోధాలు రావని అన్నారు. ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో ఏడవ గ్యారెంటీగా తాను తాండూరుకు అండగా మిగతా 2లో



మున్సిపాలిటి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## ఆమనగల్లుకు త్వరలోనే డివిజన్ కార్యాలయాలు

-పాలిటెక్నిక్, స్కిల్ సెంటర్‌లకూ స్థలాల అన్వేషణ

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జనవరి 7, ప్రభాతవార్త :** పూర్వ సమితి ఆమనగల్లు మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లుకు డివిజన్ కార్యాలయాలు తీసుకువచ్చి ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని ఆయన చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించారు. టియుఎఫ్ఐడిసి నిధులు రూ. 4.10కోట్లతో నిర్మించే పలు అభివృద్ధి పనులకు కమిషనర్ శంకర్‌నాయక్ అధ్యక్షతన మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంఖుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో మున్సిపాలిటి భవనం, రూ. 2.10 కోట్లతో అండర్‌డ్రైనేజి, సీసిరోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈసంధర్భంగా పురపాలక సంఘం కార్యాలయం భవన శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. నాలుగు మండలాలకు ముఖ్య కూడలి అయిన ఆమనగల్లులో డివిజన్ కార్యాలయాలు ఎస్టీఓ, సబ్‌రిజిస్ట్రార్, ఆర్టీఏ వంటి కార్యాలయాల ప్రజా డిమాండ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన వివరించారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే గత రెండు రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఆమనగల్లులో డివిజన్ కార్యాలయాల ఏర్పాటు గురించి ప్రస్తావించి ప్రభుత్వం దీష్టికి తీసుకువచ్చినట్లు కసిరెడ్డి తెలిపారు. అలాగే గతంలో ఆమనగల్లుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధిత శాఖ దృష్టికి తీసుకువచ్చామని, స్థలభావం కాస్త ఇబ్బందిగా ఉన్నా త్వరలోనే స్థలాన్ని ఎంపిక చేసి ఉన్నత టెక్నికల్ విద్యాశాఖకు అందిస్తామన్నారు. ఈమేరకు స్థానిక తహశీల్దార్‌ను పిలిచి పాలిటెక్నిక్ కళాశాల, స్కిల్ సెంటర్ కేంద్రాలకు రెండు రోజుల్లో స్థల సేకరించి దానికి సంబంధించిన వివరాలు అందించాలని ఆదేశించారు. కొత్తగా మంజూరైన ఏసిపి కార్యాలయంను తాత్కాలిక భవనంలో మిగతా 2లో





లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు అర్పించి దివ్యాంగులను సన్మానిస్తున్న జిల్లా అధికారులు

## లూయిస్ బ్రెయిలీకి నివాళి

కలెక్టరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు

దివ్యాంగులకు సత్కారం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 7, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన చిత్రపటానికి జిల్లా అధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బ్రెయిల్ లిపి ఆవిష్కర్త లూయిస్ బ్రెయిల్ జయంతి వేడుకలను ఘనంగ జిల్లా అధికారులు నిర్వహించారు. జిల్లా దివ్యాంగుల, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. దృష్టి లోపితులకు విద్యా, సమాచార ప్రాప్తిలో విప్లవాత్మక మార్పులు తీసుకవచ్చిన బ్రెయిలీ లిపి ఆవిష్కర్త లూయిస్ బ్రెయిలీ అందించిన అమూల్య సేవలను జిల్లా అధికారులు మిగతా 2లో

## భూములను ఇచ్చే ప్రసక్తే లేదు

గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు సర్వేను అడ్డుకున్న రైతులు



ఎసిపి లక్ష్మీనారాయణతో మాట్లాడుతున్న బిజెపి నేత తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వేను పలువురు గిరిజన రైతులు అడ్డుకున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించే వరకు తమ విలువైన భూములను ఇచ్చే ప్రసక్తే లేదని వారు అధికారులతో గట్టిగా నినదించారు. మండల పరిధిలోని సాకిబండ తండా వద్ద గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సేకరణలు కొరకు సంబంధిత అధికారులు సర్వేలు ప్రారంభించారు విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు నచ్చచెప్పే ప్రయత్నాలు చేసిన రైతులు ససేమిరా అంటూ ఆందోళన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బిజెపి పార్టీ తరపున జాతీయ ఓపిసి కమిషన్ మాజీ సభ్యుడు, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు తల్లోజు ఆచారి సంఘీభావం వ్యక్తం చేశారు. రైతులకు అందించవలసిన నష్టపరిహారాన్ని పెంచాలని, ప్రభుత్వం మొండివైఖరి అవలంబించకుండా రైతులను అయోమయానికి గురి చేయకుండా అవగాహన కల్పించి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని ఆచారి డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న పలు కుటుంబాలు ఆవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. అక్కడే ఉన్న ఏసీపీ లక్ష్మీనారాయణ, మిగతా 2లో





## 18న ఖమ్మంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు

పోస్టర్‌ను ఆవిష్కరించిన పార్టీ నేతలు

2

## ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు

2 నుంచి 21 వరకు ప్రాక్టికల్స్

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

## మున్సిపల్ ఎన్నికలపై సిఎం నేడు కీలక సమావేశం

- మూడుచింతలపల్లి కాంగ్రెస్ ఖాతాలో పడాలి

-పార్టీ నేతలకు, కార్యకర్తలకు డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ పిలుపు - ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రజల్లోకి వచ్చిందేలేదని ఎద్దేవా



మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, జనవరి 7, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జడ్‌పిటిసిని, మెజార్టీ ఎంపిటిసి స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ గుర్తు చేశారు. కాంగ్రెస్‌కు అడ్డాగా ఉన్న ఇక్కడ నుంచి రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ 24 వార్డుల్లోనూ పార్టీ కౌన్సిలర్లను గెలిపించుకురావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తద్వారా చైర్మన్ స్థానం కాంగ్రెస్ ఖాతాలో పడాలన్నారు. మరింత కష్టపడి ఎన్నికల్లో పనిచేసినప్పుడే ఈ విజయం సునాయాసమ వుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరిం చుకుని తొలిసారిగ రాష్ట్రంలోనే మూడుచింతలపల్లిలోనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ముందుగా ప్రారంభించుకోవటం శుభపరిణామమని పేర్కొన్నారు. బుధవారం మూడుచింతపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పోతారం చౌరస్తా వద్ద మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ ఆధ్వర్యంలో వజ్రేశ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మిగతా 2లో

## మోమిన్‌పేట్‌లో ఎస్‌పి స్నేహామెహ్రా బైక్ ర్యాలీ

రోడ్డు భద్రతపై కీలక సూచనలు

ట్రాఫిక్ నియమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన

**మోమిన్‌పేట్, జనవరి 7, ప్రభాతవార్త :** రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రోడ్డు భద్రతపై కీలక సందేశాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలేనని తెలిపారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రతతో పాటు తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని మిగతా 2లో



బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పి స్నేహామెహ్రా



సర్పంచ్‌ల సంఘం నాయకులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## కలిసికట్టుగా ఉండండి.. అభివృద్ధికి జట్టు కట్టండి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, జనవరి 7, ప్రభాతవార్త :** కలిసికట్టుగా ఉండండి మండలంలో అభివృద్ధి జట్టుగా కొనసాగండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన సర్పంచులకు సూచించారు. ఫరూక్ నగర్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గా ఎన్నికైన ర్యాకల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వెలజర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో మండల సర్పంచులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి పూల బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మండలంలోని ఆ గ్రామాల్లో సర్పంచులు సమైక్యతగా కలిసిమెలిసి అభివృద్ధి పనులు సాధించాలని ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందుతాయని తెలిపారు. రాజకీయాల పతీతంగా అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షి ంచారు. నూతనంగా ఎన్నుకున్న మండల సర్పంచ్ల సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులకు ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి, చిలకమర్రి సర్పంచ్ రవీందర్ రెడ్డి, సిపిఐ సర్పంచ్ శీను నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానంపేట సురేష్ గౌడ్ పార్టీ సీనియర్ నేత బాదేపల్లి సిద్ధార్థ వెలిజర్ల కాంగ్రెస్ నాయకులు జంగారి జంగయ్య జంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్ధికి సహకారం అందించండి

**అయ్యవారిపల్లి సర్పంచ్ గోటిక గోపాల్‌రెడ్డి**

**షాద్‌నగర్, జనవరి 7, ప్రభాతవార్త :** ఫరూక్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బన్సీలాల్‌ను అయ్యవారిపల్లి గ్రామసర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సర్పంచ్ గోపాల్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్



సీమల మల్లేష్, వార్డు మహిళా సభ్యురాలు మంజులా రెడ్డి ఆయనతో ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బన్సీలాల్‌ను పూలదండ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మండలంలోని ఎంపిఓ, అదేవిధంగా కార్యనిర్వాహ ణాధికారి తదితరులను వారు మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అధికారికంగా ధనవంతుల సహకారం అందించాలని సర్పంచ్ గోపాల్ రెడ్డి అధికారితో కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బన్సీలాల్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఏకైక ఏకగ్రీవ సర్పంచుగా రికార్డు సృష్టించారని గోపాల్ రెడ్డిని అభినందించారు. అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ముజాఫిర్ బేగం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ని విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## నిత్యజీవితంలో క్యాలెండర్ ఎంతో ఉపయోగం

**మాజీ ఎమ్మెల్యే వై అంజయ్యయాదవ్**

**షాద్‌నగర్, జనవరి 7, ప్రభాతవార్త :** నిత్య జీవితంలో క్యాలెండర్ ఎంతో ఉపయోగపడుతుందని, ఈ 2026 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నింపి, అందరికీ విజయాలు చేకూరాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆకాంక్షి ంచారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన షాద్నగర్ నియోజకవర్గం యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆవిష్కరించి పలువురికి క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించడం పట్ల ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ ఒక ప్రణాళికతో లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. యాదవులంతా ఐకమత్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కొందుటి నరేందర్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, వావిలాల సుజీవన్, అఖిల భారత యాదవ మహాసభ తలుకా అధ్యక్షులు షాబాద్ మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నక్క బాలరాజు యాదవ్, వై పాపయ్య యాదవ్, వై శ్రీనివాస్ యాదవ్, దొండ్ర ప్రవీణ్ యాదవ్, నరసింహ, నడికూడ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి జనసేన కమిటీల ఎంపిక

**జాతీయ బిసి జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప వెల్లడి**



నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, జనవరి 7, ప్రభాతవార్త :** జాతీయ బిసి జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప ఆధ్వర్యంలో అధికారికంగా పలువురిని పదవులలో నియమించినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ బిసి జనసేన రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా మేకల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడిగా బోయ చెన్నయ్య, ఉపాధ్యక్షులుగా మేళగొని నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కాటామ్ భాగ్యలక్ష్మి మ్మ గౌడ్, షాద్ నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా జక్కుల జలజ, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలిగా అరుణ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు గా గడ్డమీది రమేష్, షాద్ నగర్ పట్టణ ఉపాధ్యక్షులుగా రాములు గౌడ్, జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షుడు గా వినయ్ కుమార్, నియోజకవర్గ అధికార మహిళా ప్రతినిధిగా స్రవంతి రాజ్ తదితరులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## యూరియా బుకింగ్ యాప్ పై రైతులు అవగాహన కలిగి ఉండాలి

**షాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** యూరియా బుకింగ్ యాప్ పై రైతులు అవగాన కలిగి ఉండాలని, యూరియా, ఎరువుల కొనుగోలులో పారదర్శకత, సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయాధికారి దండెం విజయచంద్ర అన్నారు. బుధవారం షాబాద్ లోని రైతువేదికలో యూరియా, ఎరువుల యాప్ పై ఏఈఓలు, జీపీఓలు, పంచాయితీ కార్యదర్శులు, ఉత్తమ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

## 18న ఖమ్మంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 7, ప్రభాతవార్త :** కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ పేదల హక్కులను కాలరాస్తుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వ తీరుపై సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు విఎస్ బోస్, మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ ధ్వజమెత్తారు. బుధవారం మేడ్చల్ జిల్లాలోని పార్టీ కార్యాలయంలో ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జి.దామోదర్‌రెడ్డి, టి.శంకర్, కృష్ణ, టి.సత్యప్రసాద్, కె.ధరేంద్ర, రచ్చ కిషన్, యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ భేగ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబు, శ్రీనివాస్, ప్రమీల, మహాలక్ష్మి, రాజేశ్వర్‌రావు, రామ్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**సర్పంచ్ డివై నర్సిములు**

**పెద్దేముల్, జనవరి 7, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పెద్దేముల్ సర్పంచ్ డివై నర్సిములు అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలకేంద్రంలోని మహిళా మండలి ఆవరణలో మహిళలకు ఇందిరమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ డివై నర్సిములు మాట్లాడుతూ పాలకవర్గంతో కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషిచేస్తున్నామని అన్నారు. పెద్దేముల్, పెద్దేముల్‌తాండాలో సుమారుగా 55 డ్వాక్రా సంఘాలు ఉన్నాయని, వారికి డ్వాక్రాభవనము లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అందుకు నూతన డ్వాక్రా భవన నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ ద్వారా స్థలాన్ని, సభ్యుల తీర్మాణాన్ని కూడా ఇచ్చామని అన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరు సహకారం అవసరమని, అందుకు గ్రామస్థులందరు సహకరించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లాలప్ప, సీసీ లక్ష్మన్, మాజీ సర్పంచ్ కిషన్‌రావు, వార్డు మెంబర్లు మల్లప్ప, లక్ష్మన్, నాయకులు మామిళ్ళ వెంకటయ్య, పడగల్ల రాంచెందర్, బైండ్ల ఎల్లప్ప, మామాళ్ళ మానెప్ప, శివగల్ల శివప్ప, లక్ష్మప్ప, కోడి నర్సప్ప, డబ్బుల సుందరప్ప, గొల్లురి అంజిలప్ప, మంబాపూర్ రత్నప్ప,డ్వాక్ర మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మనస్సుశుద్ధి ద్వారానే ఆత్మజ్ఞానం పెరుగుతుంది

**రామానుజ చిన్నజీయర్ స్వామి**



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నజీయర్ స్వామి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 07 ,(ప్రభాతవార్త):** మనుషుల మనస్సు శుద్ధి అయితేనే వారికి ఆత్మజ్ఞానం పెరుగుతుందని శ్రీశ్రీశ్రీదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్ పహాడ్ శ్రీ వేదగిరిగుట్టపై వేదగిరి రజతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన వేదాల మూలసూత్రాలను ఆధారంగా చేసుకుని భక్తులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేశారు.వేదాలు కేవలం మంత్రసంపుటి మాత్రమే కాక, సమగ్ర జీవన విధానానికి మార్గదర్శక గ్రంథాలు అని తెలిపారు.వేదాలలో పేర్కొన్న సత్యం, ధర్మం, ఋతం అనే సూత్రాలే మన ఆలోచనలకు, చర్యలకు పునాదిగా ఉండాలని అన్నారు. వేదజ్ఞానం మనలోని కోపం, అహంకారం, భయాన్ని తగ్గించి, క్షమ, సహనం, కర్తవ్యబద్ధత వంటి మానవ విలువలను పెంపొందిస్తుందని చెప్పారు.సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే వేదాంత దృక్పథమే జీవన సమతుల్యతకు మూలం అని పేర్కొన్నారు.

అదేవిధంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు వేదాల నుంచే పుట్టినవని, సమాజంలో శాంతి, సమరసత, ధార్మిక చైతన్యం నిలవాలంటే వేదజ్ఞానాన్ని తరతరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

**ధర్మాన్ని కాపాడాలి**

సమాజంలో ప్రతి ఒక్కరు ధర్మాన్ని కాపాడాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తాండురు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం లాల్‌పహాడ్ శ్రీ వేదగిరిగుట్టపై వేదగిరి రజతోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దేవాలయాలలో ప్రతితి నిత్యం పూజలు చేయాలని తెలిపారు. దేవాలయాలకు వెల్లడం వల్లన ఇతరులకు హానిచేసే పనులకు పూనుకోరని పెర్కొన్నారు. సమసమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, రాంచంద్రయ్య, కెకె కృష్ణ, శశిధర్, నర్సింహులు, ధామోదర్‌రెడ్డి, మర్రి కృష్ణారెడ్డి, యాదగిరి , శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి,బోయ కుర్మయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, అనిల్ కుమార్, రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఫార్చునర్ వాహనాన్ని ఆర్టిసి బస్ ఢీ

**బిఆర్ఎస్ నాయకుడు తిరుపతిరెడ్డికి స్వల్పగాయాలు**

**చేవెళ్ల, జనవరి 7, ప్రభాతవార్త :** ఆర్టీసి బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో చేవెళ్ల బిఆర్ఎస్ నాయకుడు కావడి తిరుపతి రెడ్డికి స్వల్పగాయాలైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్ఐఐ వనం శిరిష కథనం ప్రకారం పరిగి డిపోకు చేందిన ఆర్టిసి బస్ పరిగి నుండి హైదరాబాద్‌కు వెళ్తుండగా చేవెళ్లకు చేందిన బిఆర్ఎస్ నాయకుడు కావడి తిరుపతిరెడ్డి తన ఫార్చునర్ వాహనంలో వికారాబాద్ నుండి చేవెళ్లకు వస్తుండగా ఆలూరు గ్రామ స్టేజి సమీపంలో ఫార్చునర్ వాహనంను వెనుక నుండి వస్తున్న ఆర్టిసి బస్ ఢీ కోట్టడంతో ముందుగా వెళ్తున్న టిప్పర్ లారీని ఢీ కోట్టింది. ఆర్టిసి బస్ డ్రైవర్ ఆజాగ్రత్తగా అతీవెగంగా బస్ నడిపి ఫార్చునర్‌ను ఢీకోట్టడం వల్లనే ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఫార్చునర్ కారు డ్యామెజ్ కావడంతో పాటు కారులో ఉన్న చేవెళ్ల బిఆర్ఎస్ నాయకుడు కావడి తిరుపతి రెడ్డికి స్వప్పంగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంకు పోలీసులు చేరుకుని ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. కెసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వనం శిరిష తెలిపారు.

## మోమిన్‌పేటలో ఎస్‌పి స్నేహామెప్రొ బైక్ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. ప్రత్యేకంగా ద్విచక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, వన్–వే నియమాలు, ఓవర్ టేకింగ్ నియమాల ం తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ నియమాల ం పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యం అని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులకు, మిత్రులకు కూడా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత ం వివరించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసుల చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు.

అనంతరం జిల్లా ఎస్పీ వాహనదారులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కలిగి ఉంటే కొంతమేరకు ప్రాణాపాయం నుండి బయట పడేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు సుభాష్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ఎరాజ్ పాషా, ఆయా గ్రామాల యువ నాయకులు విజయకుమార్, ప్రవీణ్ గౌడ్, రంగారెడ్డి, నర్సింలు, పోలీసు సిబ్బంది, యువకులు వాహనదారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలపై నేడు సిఎం కీలక సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల విషయంపై ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సిఎం నుంచి కీలక సందేశం అవకాశముందన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అన్ని స్థానాలను గెలిపించుకుందామని, అందరిని గెలిపించే బాధ్యతను తీసుకుంటామని, పార్టీ నాయకులు కష్టపడి పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. పెద్ద ఎత్తున పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతోపాటు నిర్మాణాలు కూడ జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే టిపిసిసి అధ్యక్షునిగా సిఎం రేవంత్‌రెడ్డి దళిత గిరిజన దండోర బహిరంగ సభను మూడుచింతలపల్లిలోనే నిర్వహించారని గుర్తు చేశారు. మూడుచింతలపల్లిలోని దళితవాడలోని పేదల ఇళ్లల్లో నాడు మల్కాజ్‌గిరి ఎంపిగా టిపిసిసి అధ్యక్షునిగా సిఎం రేవంత్‌రెడ్డి నిద్ర (బస) చేశారని తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ దత్తత తీసుకున్న మండలంలోనే కాంగ్రెస్ పాగ వేయగలగడం తమ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పేదలకు ఏమి చేయలేదని, ఒక్క ఇళ్లు కూడ కట్టించలేదని ఆరోపించారు. భూముల కబ్జాలపై మాత్రం ఆయన దృష్టి పెట్టారని ఆరోపించారు. ఎమ్మెల్యే కాలేజీలకు పరిమితం అయితే, మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేకు దమ్ముంటే ప్రజల్లో ఉండాలని వజ్రేశ్‌యాదవ్ సవాల్ చేశారు. డిసిసి మాజీ అధ్యక్షులు ఎస్.హరివర్దన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మూడుచింతలపల్లి గుండెకాయ అని, అధికారంలో లేకున్నా గతంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను గెలిపించారని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించటానికి పార్టీ శ్రేణులు ఐక్యంగ ఉండి పనిచేయాలని మేము పార్టీలు మారినా మీరు మాత్రం పార్టీలు మారలేదని ప్రజల్లో ఉండి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేలా పనిచేయాలన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించటానికి పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని సూచించారు. మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు కాంగ్రెస్ వారే శత్రువులు కారాదని, టికెట్ రాలేదని కొందరు వెన్నుపోటు పొడిచే పనిచేయవద్దని, పార్టీకి మోసం చేయవద్దని, పార్టీలో పనిచేసేవారే ఉండాలని, మనస్పర్దలు ఉన్నా వీడాలని, ఐక్యతో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమం పేరుతో ప్రజల్లో ఉండి వివరించాలని మెజార్టీ స్థానాలను గెలిపించుకుందామని, మూడుచింతలపల్లి కాంగ్రెస్‌కు ఉన్న అడ్డాను నిలబెట్టాలని వారు సూచించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించటానికి పార్టీ శ్రేణులు సిద్ధంగ ఉన్నట్లు తమ సత్తాను చాటాతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, మాజీ వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బి.జగన్నాథం, జి.భస్వారెడ్డి, బాలకృష్ణ, వి.లక్ష్మారెడ్డి, వి.వెంకటరమణరెడ్డి,పాండు,గడ్డం రమేశ్, వేణుగోపాల్, నర్సింలు, కోల అంజయ్య, శశిధర్‌రెడ్డి, వెంకటేశ, జైపాల్‌రెడ్డి, పలువురు పార్టీ, అనుబంధ కమిటీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## భూములను ఇచ్చే ప్రసక్తి లేదు

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ అధికారి డిటి విజయకుమార్‌లతో మాట్లాడి రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. అంతకుముందు ఆమనగల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ రైతులకు సంఘీభావం ప్రకటించి ఆందోళన లో పాల్గొన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ మూడవ వార్డు సాకిబండ తండా తెలంగాణ ప్రభుత్వం అధికారులను అడ్డగించిన రైతులు రైతులకు మద్దతుగా సంఘీభావం తెలియజేయడానికి విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చేపడుతున్న రియల్ రోడ్ కి ప్రజలకు అర్థమయ్యేతుల్లో అధికారులు చెప్పి సర్వే చేపట్టాలని డీటీ విజయ్ కుమార్ గారితో మాట్లాడడం జరిగింది వారితో పాటు ఏసిపి లక్ష్మీ మ్మనారాయణ గారితో పాటు స్థానిక ఎమ్మార్వో గారు ఆర్ఐ సంపత్ గారు వారితో మాట్లాడి రైతు సమస్యలను చెప్పడం జరిగింది .

## దేవుని అనుగ్రహంతో దూసుకెళతా

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తానని ఎన్నికలపుడే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుంటానని భరోసా ఇచ్చారు. కుట్రలు చేసే ఎవ్వరైనా ముందుగా తనను దాటుకుంటూ రావాలని స్పష్టం చేశారు. భద్రేశ్వర ఆలయ పూజారులకు నివేశనా గృహాలు, వేద పాఠశాలను నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను శిలాఫలకాలు వేసేందుకు ఉత్సాహం చూపించనని, అభివృద్ధి పనులు చేసి చూపించడమే కర్తవ్యమని అన్నారు. ఆలయ ప్రాంగణంలో దాసోహం నిర్మించి అన్న వితరణ చేయిస్తున్నామని తెలిపారు. గతంలో చాలా మంది ఆలయాలను బాగు చేస్తామని మాటలకే పరిమితమైనారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు బాల్‌రెడ్డి, మాధవరెడ్డి, డిసిసిబీ మాజీ చైర్మన్ రవిగౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమశేఖర్, ఈవో శేఖర్‌గౌడ్, ఆలయ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీకి నివాళి

(మొదటి పేజీ తరువాయి)

స్మరించారు. పలువురు దివ్యాంగ అంధులను జిల్లా అధికారులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. పలువురు వ్యక్తులు లూయిస్ బ్రెయిలీ జీవితంను వివరిస్తూ ఆయన చేసిన సేవలను వివరించారు.

దృష్టి లోపితుల విద్య, స్వావలంబన, సమాన అవకాశాల కల్పనకు సమాజం మరింత కృషి చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి సాంబశివరావు, డిఇఓ విజయకుమారి, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, దివ్యాంగుల సంక్షేమ సంస్థల ప్రతినిధులు శ్రీశైలం, మురళి, మహేశ్, తేజఫౌండేషన్, ఎంప్లాయిస్ ప్రతినిధులు,రిటైర్డ్ ఎంప్లాయిస్ అంజయ్య, యాదయ్య, కృష్ణలీల, ఉపాధ్యాయులు, దృష్టిలోపితులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్, జనవరి 7, ప్రభాతవార్త:** ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నూతన యంపిడిఓ వెంకటక్రిష్ణకు సూచించారు. బుధవారం పెద్దేముల్ మండల యంపిడిఓగా వెంకటక్రిష్ణ నియమితులైన సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, రెగొండి సర్పంచ్ అశోక్, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, మైపూస్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు

### బోరు మోటర్ బిగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్

**నందిగామ, జనవరి 7, ప్రభాతవార్త:** ఎన్నికల్లో గెలిస్తే బోరు మోటర్ బిగిస్తామని హామీ ఇచ్చిన 4వ వార్డ్ సభ్యులు దార సురేష్ ఇచ్చిన మాట ప్రకారం నెల రోజులు కాకముందే బోరుకు మోటర్ బిగించారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలోని 4 వ వార్డ్ లో బండ్రపు కృష్ణ ఇంటివద్ద నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ , వార్డు సభ్యులతో కలిసి బోరు మోటర్ బిగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్టీలకతీతంగా అందరు కలిసి ప్రగతికి బాటలు వేయడం పట్ల కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఏఈ కవిత,ఎంఎంసీ డైరెక్టర్ నర్సింలు, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, అగ్గి మమత సూరి, శివగళ్ళ సురేష్, బొమ్మ గళ్ళ నర్సింలు, చించేటి శివ, గంగిశెట్టి మురళి, నాయకులు పబ్బతి కరుణాకర్,బి లింగం గౌడ్, ఎర్రగారి స్వామి, ఏకుల రవి, పూర్ణం శ్రీకాంత్, ఏకుల సంపత్, జహీరుద్దీన్, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



బోర్ మోటర్ బిగించిన నాయకుల దృశ్యం

## దేవాలయాల అభివృద్ధికి సహకరించాలి

**షాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట పనులను రుద్రారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రం విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఆయన బుధవారం పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గ్రామంలో బీరప్ప దేవాలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. బీరప్ప స్వామి విగ్రహం, ధ్వజస్తంభం, ఆలయ నిర్మాణానికి విష్ణువర్ధన్ రెడ్డి రూ.3,60,000 ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. తాము సైతం రుద్రారం గ్రామాభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. కులమతాలకతీతంగా గ్రామస్తులంతా గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రవీందర్ నాయక్, నాయకులు కావలి శ్రీనివాస్, వీరంపల్లి యాదయ్య, పామెనా భార్గవ్ రామ్, రాజు, దయానంద్, అజేయ్ కుమార్, భారత్, ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### టిపిసిసి అధ్యక్షునికి మహేశ్‌గౌడ్ సన్మానం

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు–ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, సిడబ్ల్యుసీ సభ్యులు గిడుగు రుద్రరాజును మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ కలిశారు. హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, పురపాలక ఎన్నికలపై ఆయన వారితో కొద్దిసేపు చర్చించారు. మహేశ్‌గౌడ్ వెంట పీర్జాదీగూడ ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, ఘణా పూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు వరలక్ష్మి, కొమురవెల్లి ఉత్సవకమిటీ సభ్యులు మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు మెట్టు రమేశ్‌లు ఉన్నారు.

## ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శ్యామ్‌కిరణ్

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అంకం శ్యామ్‌కిరణ్ నియమితులయ్యారు. ఈమేరకు ఎబివిపి తెలంగాణ 44వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ శ్యామ్‌కిరణ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్‌కు చెందిన శ్యామ్‌కిరణ్ పాఠశాల స్థాయి నుంచే స్వయం సేవక్‌గా ఉంటూ గత పది సంవత్సరాలుగా ఎబివిపి కార్యకర్తగా సేవలు అందిస్తూ రాష్ట్ర నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేస్తుండటంతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా శ్యామ్‌కిరణ్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత పోరాటం చేస్తామని, విద్యార్థులలో జాతీయభావాలను పెంచడం కోసం పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్యామ్‌కిరణ్ పేర్కొన్నారు.



మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్

## లెఫ్టినెంట్ కల్నల్ అనూఫ్‌కు వైఎస్ఆర్ సత్కారం

**ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ అవుషాపూర్‌కు చెందిన అన్నారి అనూఫ్‌భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ కావడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు–మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆయనను సన్మానించారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి తల్లిదండ్రులు అన్నారీ రాములు, భాగ్యలను అభినందించి వారి తనయుడు లెఫ్టినెంట్ కల్నల్ అనూప్‌ను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా అనూప్‌కకు సుదర్శన్‌రెడ్డి వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహుకరించి మిఠాయి తినిపించారు. పేద కుటుంబంలో జన్మించిన అనూప్ ఎన్‌డిఏ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి లెఫ్టినెంట్ కల్నల్ స్థాయికి ఎదగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్నారీ రాములు పేదకుటుంబానికి చెందినప్పటికి తన పిల్లలను కష్టపడి చదివించి క్రమశిక్షణతో కుమారుడిని దేశానికి సేవ చేసే సైన్యంలో చేర్పించారని పేద కుటుంబం నుంచి లెఫ్టినెంట్ కల్నల్‌గా విధులు చేపట్టిన అనూప్ యువతకు స్పూర్తిదాయకమన్నారు. వైఎస్ఆర్ వెంట బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, అశోక్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



లెఫ్టినెంట్ కల్నల్ అనూప్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టిఎస్ యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందని టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక, ప్రధానకార్యదర్శులు శేఖర్ గౌడ్, నర్సింహులు అన్నారు. బుధవారం షాబాద్‌లో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి టిఎస్ యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారుడు నర్సింహులు, ఉపాధ్యక్షుడు సురేష్, కోశాధికారి నయ్యర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వసంత, యామిని, కవిత, బనప్ప, బాలీరాజ్, కృష్ణకుమారి, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆమనగల్లుకు త్వరలోనే డివిజన్ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అలాగే రానున్న పురపాలక సంఘం ఎన్నికల్లో ఆమనగల్లు ప్రజలు 15 వార్డుల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించి ఆమనగల్లు అభివృద్ధికి తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికారులు, అధికార పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 7, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు, ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2నుంచి 21వ తేదీ వరకు జరుగుతాయని, పరీక్షల నిర్వాహణకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఇంటర్ పరీక్షలకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగ అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. ఇప్పటి నుంచే పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించాలన్నారు. ఫిబ్రవరి 25నుంచి మార్చి 18వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నట్లు దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రాక్టికల్స్ మాత్రం ఫిబ్రవరి 2నుంచి 21వరకు రెండు సెషన్స్‌లో మూడు స్పెల్స్‌లో జరుగుతాయన్నారు. ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 64,780మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1368మంది మొత్తం 66,148మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు.

## అర్కపల్లిలో ఇందిరమ్మ చీరెల పంపిణీ

**మాడ్గుల, జనవరి 7,ప్రభాత వార్త:** అర్కపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి ్మ తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ తోలు రవీందర్ పాల్గొని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ చీరల పథకం ద్వారా గ్రామీణ మహిళలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .




## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కుల్కచర్ల,జనవరి 7,ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ఇప్పాయిపల్లి సర్పంచ్ పోటి మల్లేష్, రాంపూర్ సర్పంచ్ తిరుపలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ తో కలిసి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విదార్థులతోకలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయేలా పాఠాలు భోధించాలని తెలిపారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సర్పంచులు

## ఖానాపూర్ గ్రామపంచాయతీ పాలక వర్గానికి సన్మానం

**తలకొండపల్లి ,జనవరి 7, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని మంగళవారం నాడు గ్రామానికి చెందిన జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. గ్రామానికి సర్పంచిగా ఎన్నికైన దుర్గాపురం అనిత శీను, ఉప సర్పంచ్ బాణావత్ గోపాల్ తోపాటు వార్డు సభ్యులను స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఎంఇఓ చంప్లా నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఓ చెంప్లా నాయక్ మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని, పేద ప్రజల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా పాలకవర్గం చర్యలు చేపట్టాలని సంద˜ర్భంగా ఆయన సూచన చేశారు. అనంతరం సర్పంచ్ అనిత శీను మాట్లాడుతూ సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని, ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు గ్రామప్రజలకు అందేవిధంగా తమవంతు సహాయసహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దుర్గాపురం అనిత శీను, ఉపసర్పంచ్ బానావత్ గోపాల్ ఎంఇఓ చాప్లానాయక్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఖానాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

## గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

ఎంపిడిఓ రామకృష్ణ నాయక్

**కుల్కచర్ల,జనవరి 7, ప్రభాతవార్త:** గ్రామఅభివృద్దే లక్ష్యంగా కృషి చేయాలని ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ అన్నారు. బుధ వారం ఎంపిడిఓ కార్యాయలంలో ఎర్రగోవింద్ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఎంపిడిఓ రామకృష్ణ నాయక్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యంఇవ్వాలన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని పారదర్శకపాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎంపిడిఓ

## నూతన సర్పంచులకు విధులు-బాధ్యతలపై అవగాహన

**కందుకూరు, జనవరి 7,ప్రభాత వార్త:** కందుకూరు మండలంలో నూతనంగా ఏర్పడిన సర్పంచులకు వారి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారంపై సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సరిత, ఎంపిఓ గీత, ఆర్డబ్ల్యూఎస్ డిఇ జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని నూతన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**కొడంగల్ రూరల్, జనవరి 7 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. కొడంగల్ మండలంలోని ఉడి మేశ్వరం గ్రామంలో కొత్తూర్ చెన్నప్పకు రూ.1లక్ష, నరేందర్‌రెడ్డి రూ.35వేలు, కానుకుర్తి లక్ష్మయ్య రూ.40వేలు, అబ్దుల్ రెహమాన్‌కు రూ.47వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ప్రభుత్వం సిఎం సహాయ నిధితో ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్, ఉప సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

**కుల్కచర్ల,జనవరి 7 ప్రభాతవార్త :** గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ సితారాం నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎత్తుకాల్వ తాండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో మొదటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సర్పంచ్ సీతారాం నాయక్ గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా వార్డులో వీధిలైట్లు,మురుగు కాల్వల సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని సూచించారు. గ్రామఅభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సితారాం నాయక్

## మేకగూడలో..
## చక చక సాగుతున్న..ఇందిరమ్మ ఇళ్లు

స్లాబ్ పనులకు పూజలు చేసిన మాజీ సర్పంచ్

**నందిగామ, జనవరి 7, ప్రభాతవార్త:** నందిగామ మండలం మేకగూడ గ్రామంలో 3 వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు చక చక సాగుతున్నాయి. బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు బండారు లక్ష ్మమ్మ ఇంటి నిర్మాణ స్లాబ్ పనులను 3వ వార్డు సభ్యుడు బండారు రాజు ముదిరాజ్‌తో కలిసి మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కురువ పర్వతాలు, సీనియర్ నాయకులు విఘ్నే శ్వర్ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు చిగుర్లపల్లి సత్య న్నారాయణ రెడ్డి ,సి. మల్లేష్ ,రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.


మేకగూడలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు

# తలకొండపల్లిలో తాలూకా స్థాయి క్రికెట్ పోటీలు

-పోటీలను ప్రారంభించిన ఉప్పల వెంకటేష్ తనయులు
-క్రికెట్ పోటీల్లో పాల్గొననున్న 80 టీములు
-నేటి నుంచి ఈనెల 14 వరకు క్రికెట్ ఆటలు
-ప్రతి టీంకు ఉచితంగా క్రికెట్ దుస్తులు
- మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సిరీస్



**తలకొండపల్లి జనవరి 7, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో మిషన్ భగీరథ మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో కల్వకుర్తి తాలూకా స్థాయి లో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. మంగళవారం తల కొండపల్లి మండలకేంద్రంలో ఈ క్రికెట్ పోటీలను మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తనయులు డాక్టర్ ఉప్పల్ అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్‌లు ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారం భించారు. కల్వకుర్తి తాలూకా స్థాయిలో మొదటిసారి తలకొండపల్లి మండల కేంద్రంలో ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ క్రికెట్ పోటీలకు ఆయా మండలాల నుంచి మొత్తం 80 టీములు క్రికెట్లో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. క్రికెట్లో పాల్గొనే క్రీడా కారులకు అందరికీ ఉచితంగా ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేస్తున్నామని, ప్రతి సిరీస్‌కు మేనేజ్ ది మ్యాచ్ సిరీస్ ను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు తాలూకా స్థాయిలో అన్యుయస్వందన లభిస్తుందని, ఆయా మండలాల క్రీడలో పాల్గొని యువకులు ఆసక్తి కనబరుస్తున్నట్లు వారు తెలిపారు. తలకొండపల్లి మండలం నుంచి 30, మాడుగుల నుంచి 10, ఆమనగల్ నుంచి 11, వెల్దండ మండలం నుంచి 8, కల్వకుర్తి మండలం నుంచి 17, కడ్తాల్ మండలం నుంచి5 టీముల చొప్పున మొత్తం 80 టీములు ఈ పోటీలో పాల్గొంటు న్నట్లు వారు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మధ్యా హ్నం భోజనం అందజేస్తామని, ఈ పోటీలు ఈ నెల 7 నుంచి 14 వరకు నిర్వహించి గెలుపొందినవారికి మొదటి బహుమతి రూ.50వేలు, రెండో బహుమతి రూ.30వేలు, మూడోవ బహుమతి రూ.20వేలు,చొప్పున నగదుతోపాటు పురస్కారం అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల కొండపల్లి సర్పంచ్‌లు కటికల శేఖర్ యాదవ్, కుర్ర కృష్ణనాయక్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ ఈశ్వర్, నాయకులు రవి, నరసింహా, తోపటాయ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


తల కొండపల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఉప్పల వెంకటేష్ తనయులు

# మాడ్గుల పంచాయతీ అభివృద్ధికి రూ.1.50 లక్షల విరాళం

**మాడ్గుల, జనవరి 7,ప్రభాతవార్త:** మాడ్గుల గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా గ్రామ పరిధిలో ఎల్ఇడి లైట్లు, ఐమ్యాక్స్‌లైట్ల ఏర్పాటు కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఇఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.1.5లక్షల విరాళం అందజేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం విజ్ఞప్తి మేరకు స్పందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , లైట్ల ఏర్పాటు కోసం ఇచ్చిన చెక్కును ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు పాలకవర్గ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముదేంటి రజిత దేవయ్య గౌడ్, ఉపసర్పంచ్ సూదిని శరత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అడిగిన వెంటనే స్పందించి రూ.1.50 లక్షల విరాళం అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున, గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూదిని కొండల్ రెడ్డి, కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, సీనియర్ నాయకులు సూదిని కోదండ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు మిద్దె రాములు, పర్వతాలు, పులికంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిగణన సర్వేను వేగవంతం చేయండి!

జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారిని .. సౌమ్య.

**కొందుర్గు, జనవరి 7, ప్రభాతవార్త:** చిన్న నీటి వనరుల గణన సర్వేను వేగవంతం చేసి వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా చిన్న నీటిపారుదల చీఫ్ ప్లానింగ్ అధికారిణి సౌమ్య అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు స్థానిక తహసిల్దారు కార్యా లయంలో చిన్న నీటి వనరుల గణనపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వెంకిర్యాల, ఆగిరాల, చిన్న ఎల్కిచర్ల గ్రామాలలో సర్వే నెమ్మదిగా చేస్తున్నారని ఆమె గుర్తించారు. ఆ గ్రామాలలో సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు, వ్యవసాయ బావులు, వ్యవసాయ బోర్లను తప్పకుండా సర్వేలో నమోదు చేయాలని ఆమె సిబ్బందిని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో తహసిల్దార్ అజం అలీ. జిల్లా గణనాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎపిఓ నర్సింగరావు , జి పి ఒ లు, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పెద్దపీట

వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి

**యాచారం, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి తెలిపారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వివిధ శాఖల అధికారులతో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతుల సంక్షేమం కోసం చేయాల్సి న అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. వ్యవసాయ ఉద్యానవన శాఖ సమన్వయంతో తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, కార్యదర్శి ఉష, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, జిల్లా విద్యాశాఖ పట్టు పరిశ్రమ శాఖ అధికారిని సుజాత, ఇబ్రహీంపట్నం ఉద్యాన శాఖ అధికారి నవీన, మండల వ్యవసాయ అధికారి రావినాథ్‌లతో కలిసి సమీక్షసమావేశం ఏర్పా టు చేశారు. రైతులకు సాంకేతిక నైపుణ్యం శిక్షణ అందజేసి మెరు గైన వ్యవసాయం కోసం అధికారులు కృషిచేయాలన్నారు. పైలెట్‌ప్రాజెక్టులో భాగంగా వర్షాధార ప్రాంతా అభివృద్ధి, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కార్యక్రమంలో కూరగాయల క్లస్టర్లో ప్లాస్టిక్ ట్రేస్, వర్మీ బెడ్స్, తేనెటీగల బాక్సులు, వెనకబడిన యాచారం మండలంలో 169 మంది రైతులకు, మంచాల మండలంలోని 100 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ.. యాచారం మండలంలో రైతు బజార్ ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థను తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. రైతు మార్కెట్ ఏర్పాటుకు సన్నద్ధం చేయటం జరుగుతుందన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం, సేంద్రియ వ్యవసాయం పెంచాలని సూచన చేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని యాచారం మండలం వ్యవసాయలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న రైతు కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి

# పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తాం

సర్పంచ్ శివశంకర్

**పూడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తామని సర్పంచ్ శివశంకర్,మాజీ వైస్ ఎంపిపి మాణిక్యంగౌడ్‌లు పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో ఆహార పండుగ (ఫుడ్‌ఫెస్టివెల్)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రాథమిక పాఠశాలకు బల్లలను,జిల్లా పరిషత్తు ఉన్నత టాయిలెట్లను మరమత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు చంద్రకాంత్ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగా లని,ఆహార నియమాలను పాటిస్తూ బలవర్థకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు శారీరకంగా,దృఢత్వంగా ఉండేందుకు సాధ్యమైనంతవరకు తల్లిదండ్రులు ఇంట్లో తయారు చేసిన వంటలకే ప్రాధాన్యతను ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్,నాయకులు పోచయ్య ,మొర్రి చిన్నబందయ్య (అనీల్), మల్లయ్య ,వెంకట్‌కుమార్‌గౌడ్ ,అనంతయ్య,రాజు,రఘు,వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఖాజా,శ్రీనివాస్,శ్రీకాంత్,రాజు,ఉపాధ్యాయులుఅనూష, హరీష్ బాబు ,సువానయ్య,షఫి,నవీన్,నీలకంఠల,విద్యార్థుల తల్లిదండ్రు లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


పూడూరు మండలం కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో ప్రసంగిస్తున్న కాంప్లెక్ హెచ్ఎం చంద్రకాంత్,తదితరులు


పూడూరు మండలం కడ్మూరు పాఠశాలలో ఆహార పండుగ వంటలను విద్యార్థులతో తెలుసుకుంటున్న సర్పంచ్ శివశంకర్,తదితరులు

# యూరియా పంపిణీపై అవగాహన సదస్సు

మండల వ్యవసాయ అధికారిని శిరీష

**కేశంపేట, జనవరి 7, ప్రభాతవార్త:** కేశంపేట మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం లైసెన్సులు కలిగి ఉన్న డీలర్లకు యూరియా, పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు వాడే విధానాలపై షాద్ నగర్ వ్యవసాయ సంచార కురాలు రమాదేవి పలు సూచనలు, సలహాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను లభ్యత విషయంలో ఎలాంటి అపోహాలు ఉండొద్దని సకాలంలో యూరియా డీలర్ల వద్ద అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. యూరియాను అవసరం మేరకు మాత్రమే పంటలకు వాడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శిరీష మరియు కేశంపేట మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.


డీలర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు


నీటిసమస్యను పరిష్కరించిన సర్పంచ్

## త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం సర్పంచ్ శ్రీనివాస్ నాయక్

**కుల్కచర్ల,జనవరి7 ప్రభాతవార్త:** త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసు కుంటామని సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని లాల్‌సింగ్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో గుడ్డిరుక్య తాండకు నీటి సమస్యఉందని తాండవాసు తెలుపడంతో వెంటనే స్పందించి బోరు రిపేరింగ్ చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శారద,ఉప సర్పంచ్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## బిసిల అభ్యున్నతికి నా వంతు ప్రయత్నం చేస్తా

వికారాబాద్ జిల్లా బిసి మహాసేన అధ్యక్షుడిగా మదన్ కుమార్

**పరిగి, జనవరి 7, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా బిసి మహాసేన అధ్యక్షుడిగా చౌడపూర్ మండలం,మందిపాల్ గ్రామానికి చెందిన కల్లెతి మదన్ కుమార్ నియమితులయ్యారుబుధవారం జాతీయ బిసి జనసేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప ఆధ్వర్యంలో ఆర్.కృష్ణయ్య ఆదేశాలతో వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్నట్టు కలేతి మదన్ కుమార్ తెలిపారు. బిసిల ఐక్యతకు, అభివృద్ధికి, అధికారం కొరకు బిసి ఉద్యమాన్ని ఒక విప్లవంగా భావిస్తానని, కులాలకి, పార్టీలకి అతీతంగా సమానత్వం కల్పిస్తూ, సమర్థవంతంగా బిసీల అభ్యున్నతికై తన వంతు ప్రయత్నం చేస్తానని మదన్ కలేతి తెలిపారు. జిల్లా మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి ్మ గౌడ్, జిల్లా అధ్యక్షులు చెన్నయ్య , గౌరవ అధ్యక్షులు మేకల వెంకటేష్, రమేష్, బీసీ జన సేన అధికార ప్రతినిధి జక్కుల స్రవంతి, నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు అరుణ గౌడ్, టౌన్ అధ్యక్షులు రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుకన్య చారి, శ్రీధర్ వర్మ, సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ బి బాలు పాల్గొన్నారు.


మదన్ కుమార్‌ను సన్మానిస్తున్న బిసి సంఘం నేతలు

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**చౌడపూర్, జనవరి7, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండలం, మందిపల్ గ్రామంలో గత రెండేళ్ల నుంచి పంచాయతీల బాధ్యతను ప్రత్యేకాధికారులకు అప్పగించిన మందిపాల్ గ్రామంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మురుగు కాలువలు తదితర అభివృద్ధి పనులను సక్రమంగా నిర్వహించలేదని, బుధవారం మందిపాల్ గ్రామంలో గ్రామసర్పంచ్ నాగరాజుయాదవ్ త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి పనులు ప్రారంభించారు. వార్డుల పరంగా త్రాగునీటి , మురుగు కాలువల సమస్య లను పరిష్కరిస్తున్నామని, త్రాగునీటి శాశ్వత పరిష్కా రం కోసం కొన్నేళ్ల నుంచి బోరు మోటార్లు ఇరుక్కొని వృధాగా ఉన్న బోర్లను బుధవారం నాడు మరమ్మతులు చేయించారు. బాధ్యతా యుతంగా అభివృద్ధి పనులను చేస్తూ, ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా పెట్టుకున్నామని సర్పంచ్ నాగరాజు తెలిపారు. మందిపాల్ ,మక్తవెంటాపూర్ గ్రామ సరిహద్దుల్లో ఉన్న కాళికామాత ఆలయంలో శుక్రవారం బోనాల పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ పంచాయతీ కార్యదర్శి స్వరూప,వార్డు మెంబర్ మల్లయ్య,చందు,కుమార్,నర్సింలు,వడ్డే కృష్ణయ్య, శివ, ప్రవీణ్, జానకిరామ్, శ్రీను, అంజి, గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.


బోరు పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ నాగరాజు,తదితరులు

## జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా గోపాల్ నాయక్


జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్

**చౌడాపూర్, జనవరి 7, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గం, చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన సభావత్ గోపాల్ నాయక్‌ను వికారాబాద్ ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. బుధవారం ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని గోపాల్‌కి అందజేశారు. గ్రామస్థాయి సమస్యలను జిల్లా స్థాయిలో బలంగా వినిపిస్తూ, ఉప సర్పంచుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని గోపాల్ నాయక్ తెలిపారు . నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఎస్ గోపాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధిహామీ పనులకు శ్రీకారం

-నర్సరీ ఏర్పాటుకు భూమి చదును పనులను ప్రారంభించిన సర్పంచ్

**కేశంపేట,జనవరి 7, ప్రభాతవార్త :** నర్సరీలు,మొక్కల పెంపకం వల్ల గ్రామానికి పచ్చదనం ఏర్పడి,అందం పెరుగుతుందని సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం ద్వారా భూపాల్ రెడ్డి వ్యవసాయ పొలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత జంగయ్యలతో కలసి నర్సరీ ఏర్పాటు చేసేందుకు భూమి చదును చేసే పనులను ప్రారంభించారు. ఇందులో భాగం గా జేసిబితో గ్రౌండ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజల అవసరాలకు తగ్గట్లుగా గ్రామంలో వసతులు,పనులు ఉంటాయని అన్నారు. ఇకపై గ్రామంలో మా పాలకవర్గం తోనే అన్ని అభివృద్ధి పనులు చెప్పటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి,వార్డు మెంబర్స్ వరలక్ష్మి ్మ రోషయ్య యాదవ్,అనుమగళ్ల రాములమ్మ బాలయ్య,దాసరి యాదమ్మ నర్సింలు,చాకలి అనిత కృష్ణయ్య,నిదురం జంగయ్య యాదవ్,మీసాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి ,ఉపసర్పంచ్,వార్డుసభ్యులు

## కూల్చివేసిన దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేయాలి

**కొడంగల్ రూరల్, జనవరి 7 (ప్రభాతవార్త):** కొడంగల్‌లో రోడ్డు విస్తరణలో తొలగించిన దర్గాను యథాస్థానంలో ఏర్పాటు చేయాలని ఎంఐఎం పార్టీ వికారాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్పీ.గుల్షన్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దర్గాను తొలగించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అధికారులు ఏర్పాటుకు చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. దర్గా విషయంలో సిఎంని కలిసిన సమయంలో యథాస్థానంలో దర్గాను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దర్గా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఎంఐఎం ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

## చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యతను ఇవ్వాలి

జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం


కంకల్ రైతువేదికలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం తదితరులు

**పూడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** రైతులు చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం పరిదిలోని కంకల్ గ్రామ రైతువేదికలో భాతరప్రభుత్వ చిరుధాన్యాల పరిశోధనాసంస్థ అద్వర్యంలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డిమాండ్‌కు అనుకూలంగా రైతులు చిరుధాన్యాలను సాగుచేస్తే అధిక లాభాలువచ్చే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరేశం,డివిజినల్ అధికారి శ్రీలక్ష్మీకుమారి,మండల వ్యవసాయాధికారి తులసీరాం,ఎఈఓలు సాయిరాం, ఎలియాస్,శివ వివిధ గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

